# తెలంగాణ

## విఫలాంధ్రప్రదేశ్



వాగీశ్

# తెలంగాణ

## విఫలాంధ్రప్రదేశ్

వాగీశ్

ప్రచురణ :

సకల ప్రచురణలు

**Telangana : Viphalaandhrapradesh**

H. Vageeshan (Vageesh)
e-mail : vajimukha@rediffmail.com

November - 2010

Copies : 1000

Rs. 125/-

Published by :
**Sakala Prachuranalu**
12-15-1002, Manikeswari Nagar
O.U. Campus
Hyderabad - 500 007
Cover Design: **Ramana G.V.**
DTP : **Sri Sai Digitals**
Habsiguda, Hyd,
Ph : 040-27159192
Layout & Printing :
**Ankush Printers & Designers**
Nallakunta, Hyd - 500 044,
Ph : 040- 27663211, 30236268,
Cell : +91 - 99129 29078, e-mail: ankush.pd@gmail.com

**తెలంగాణ : విఫలాంధ్రప్రదేశ్**

హెచ్. వాగీశన్ (వాగీశ్)
e-mail : vajimukha@rediffmail.com

ప్రథమ ముద్రణ: నవంబర్, 2010

కాపీలు: **1000**

వెల: **125/-**

ప్రచురణ :
**సకల ప్రచురణలు**
12-15-1002, మాణికేశ్వరి నగర్,
ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్
హైదరాబాద్ - 500 007.
కవర్ డిజైన్: **రమణ జి.వి.**
డిటిపి : **శ్రీ సాయి డిజిటల్స్**
హబ్సిగూడ, హైదారబాద్,
ఫోన్ : 040-27159192
లేఅవుట్ & ప్రింటింగ్ :
**అంకుష్ ప్రింటర్స్ & డిజైనర్స్**
నల్లకుంట, హైదరాబాద్ - 500 044,
ఫోన్ : 040-27663211,30236268,
Cell : +91 - 99129 29078, e-mail: ankush.pd@gmail.com

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 5-9 |
| | ఒక మాట | 10-12 |
| | కృతజ్ఞతలు | 13-14 |
| | ఈ పుస్తకంలో వాడిన కొన్ని పదాల వివరణ | 15-16 |

**భాగం-1 : చారిత్రక భూమిక**

| | | |
|---|---|---|
| 1.1 | నిజాం దేశం - ఉమ్మడి మద్రాసు రాష్ట్రం వలస ఆధిపత్యం | 17-20 |
| 1.2. | రెండు ప్రాంతాలు - విభిన్నతలు పాలనా రీతులు ఆర్థిక వికాసం, భావవికాసం | 20-26 |
| 1.3. | 1947 భారత స్వాతంత్ర్యం- తదనంతర పరిస్థితులు- భాషాప్రయుక్తవాదం | 26-32 |
| 1.4. | హైదరాబాద్ రాష్ట్రం - ఆంధ్ర రాష్ట్రం | 32-36 |
| 1.5. | ఆంధ్రప్రదేశ్ ప్రయోగం ఆరంభం | 36-39 |

**భాగం-2 : జాతి అభివృద్ధి - తెలంగాణ దృక్పథంతో పరిశీలన**

| | | |
|---|---|---|
| 2.1. | జాతీయతా భావన - కల్పన - వాస్తవం | 40-46 |
| 2.2. | తెలంగాణా వివిధ రాజకీయ పక్షాలు వాటి కార్యాచరణ | 46-56 |
| 2.3. | వలసవాద కార్యాచరణ - జాతి నిర్మాణం | 56-60 |
| 2.4. | సమైక్యాంధ్రప్రదేశ్ - అభివృద్ధి, ఐక్యత, వాటి అసాధ్యత | 60-70 |
| 2.5. | అభివృద్ధి లేమి- అసమత - అసంతృప్తి | 71-74 |

**భాగం-3 : నాయకత్వ వైఫల్యం - ప్రత్యామ్నాయాలు**

| | | |
|---|---|---|
| 3.1. | బలహీన తెలంగాణ నాయకత్వం-ఆంధ్రప్రదేశ్-ఒక విషవలయం | 75-76 |
| 3.2. | ముందు చూపులేనితనం | 76-84 |

3.3. సాయుధ విప్లవ రాజకీయాలు - తెలంగాణ నాయకత్వం 84-88
3.4. తెలంగాణ రాష్ట్ర సమితి పుట్టుక తదనంతర పరిణామాలు 88-91
3.5. విద్యార్థులు, ఉద్యోగులు, ఉనికి ఉద్యమాలు 92-102
3.6. నాయకత్వ సంక్షోభం-పర్యవసానం-ప్రత్యామ్నాయం 102-105

**భాగం-4 : భవిష్యత్తు చిత్రపటం**

4.1. తెలంగాణ ఎట్లుండాలె ? రేఖామాత్ర పరిచయం అత్యవసరం 106-108
4.2. సహజవనరుల వినియోగం 108-109
4.3. మానవ వనరుల వికాసం 109-110
4.4. పాలనారూపం 110-112
4.5. చివరిమాట 112-113

**అనుబంధాలు**

1. శ్రీ బాగ్ ఒప్పందం 114-115
2. రాష్ట్రాల పునర్విభజన కమీషన్ రిపోర్టులో తెలంగాణ-ఆంధ్ర చర్చ 116-121
3. ఆంధ్ర శాసనసభా తీర్మానం-1 122
4. ఆంధ్ర శాసనసభా తీర్మానం-2 123
5. బూర్గుల రామకృష్ణారావు వ్రాసిన లేఖ 124-129
6. పెద్ద మనుషుల ఒప్పందం-1,
తెలంగాణకు రక్షణలగురించి ప్రతిపాదించిన నోట్ 130-135

7. తెలంగాణ రక్షణలు (Telangana Safeguards) 1969 136-140
8. ఆరు సూత్రాల పథకం 141-145
9. నిరాహార దీక్షనుంచి కృష్ణ కమీషన్ దాకా కాలక్రమం 146-150
10. 28 నవంబర్ 2009 నుండి 3 ఫిబ్రవరి 2010 వరకు
తెలంగాణలో జరిగిన ఆత్మహత్యలు 151-155

**పటాలు 156-168**
**చదవ వలసిన పుస్తకాల, పత్రాల వివరణ సూచి 169-199**

## భాగం- 1

# చారిత్రక భూమిక

*ఈ భాగంలో 1947కు పూర్వంగల నైజాం దేశానికీ, బ్రిటీష్ పాలనలోని ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికీ సంబంధించిన అంశాల చిన్న పరిచయం ఉంటుంది. 1947 రెండు ప్రాంతాలలోని తెలుగువారి స్థితి రేఖామాత్రంగా పరిచయం అవుతాయి. భారతదేశంలో రాష్ట్రాల పునర్విభజన గురైన అంశాలు, భాషాప్రయుక్తత గురించిన చర్చలు స్పర్శించబడతాయి. 1948లో నిజాం రాజ్యంపైన పోలీసు చర్య అనేది జరగడం, 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం గురించి తెలుసుకుంటారు. 1956, నవంబర్‌లో అనేక భయసందేహాల మధ్య, తీవ్ర నిరసనల మధ్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడటం గురించి తెలుసుకుంటారు.*

## 1.1 నైజాం దేశం- ఉమ్మడి మదరాసురాష్ట్రం-వలసాధిపత్యం

17 వ శతాబ్ది మధ్యనుంచి 20వ శతాబ్దపు మధ్య వరకు భారత ఉపఖండంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దక్కన్ పీఠభూమిలో కూడా ఆ మార్పుల ప్రభావం పడింది. ఢిల్లీ మొగలుల, గోల్కొండ, కుతుబ్ షాహీలపతనం, జరిగింది ఈ కాలంలోనే. మరాఠాలు మధ్య భారత ప్రాంతాల్లో, అసఫ్‌జాహీలు గోల్కొండ ప్రాంతంలోనూ, హైదరాలీ టిప్పు సుల్తాన్‌లు కావేరీ తీరంలోని మైసూరు, ఆర్కాటు (కన్నడ, తమిళ) ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని చూపారు. ఇదే కాలంలో యూరోపియన్ వ్యాపారసైనిక కంపెనీలు తమ ప్రభావాన్ని విస్తరించుకున్నారు. దక్కన్‌లో బ్రిటీష్, ఫ్రెంచి, డచ్ కంపెనీల మధ్య ఆధిపత్య పోరాటాలు జరిగినాయి. బ్రిటీషు కంపెనీ క్రమ క్రమంగా అధికారాన్ని చేజిక్కించుకొన్నది. దేశీయ రాచరికాలు బలహీనపడుతూ యూరోపియన్ పాలనా రూపాలు ఉపఖండంలోకి అడుగుపెట్టినకాలం అది.

ఈ పరిణామాలు భారతదేశంలో ఉన్న సహజ వైవిధ్యాలకు పాలనా పరమైన విభిన్నతను జోడించాయి. భారత ఉప ఖండం, (దానిలోని దక్కన్ పీఠభూమి) లోని చాలాభాగాలు బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ చేతిలోకి, 1857 తిరుగుబాటు తరువాత

ప్రత్యక్ష బ్రిటీష్ రాణి  పాలనలోకి, వెళ్ళిపోయినయి. దానితో ప్రత్యక్ష  బ్రిటీష్ పాలిత ప్రాంతాలు, పరోక్షంగా బ్రిటీష్ ప్రభావిత దేశీయ రాచరికాలు మనుగడ సాగించాయి.

1947 తరువాత ఈ  బ్రిటీష్ పాలిత ప్రాంతాలనూ, దేశీయ రాచరికాలను ఒక్కచోటికి తెచ్చే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ ప్రయత్నాలు, వాటి వెనుకగల సామాజికార్థిక, రాజకీయ ఆపేక్షలు, ఆసక్తులు భారతదేశపు స్థితిగతులను నేటికి ప్రభావితం చేస్తునే ఉన్నాయి. సమకాలీన ఆంధ్ర ప్రదేశ్, అక్కడి తెలంగాణా రాష్ట్ర ఉద్యమాలను అర్థం చేసుకునేందుకు ఈ చారిత్రక దృష్టి చాలా అవసరం.

నైజాం అనగానే, రాష్ట్రమని, సంస్థానమని, రాజ్యమని ప్రస్తావిస్తుంటారు. నిజానికి అది ఒక స్వతంత్ర దేశం. నైజాం దేశం అనగానే – తెలంగాణా అనగానే రజాకార్లు, సాయుధ పోరాటము, పోలీసుచర్య, వెనుకబాటుతనం మాత్రమే గుర్తుకొచ్చేట్టు ప్రచారం కావించబడింది. కానీ వాస్తవానికి ఈ ప్రాంతానికి భవ్య చరిత్ర ఉంది. 1944–1948 వరకు రజాకార్లు, కమ్యూనిసు సాయుధ పోరు, పోలీసుచర్య జరిగిపోయినయి. ఈ నాలుగేళ్ళ చరిత్ర మాత్రమే తెలంగాణ చరిత్ర అన్నంతగా చర్చ జరుగుతుంది. ఇది అసంబద్ధం. అబద్ధం కూడా. ఇది పాక్షిక దృష్టి. తెలంగాణను అర్థం చేసుకోవాలంటే ఈ పరిమితులను దాటవలసి ఉంటుంది.

బ్రిటీష్ బానిసత్వంలోని, స్వాతంత్ర ఆపేక్షగల తెలుగువారు, దేశీయ రాజు అధిపతిగా ఉన్న స్వతంత్ర నైజాం దేశపు తెలుగుప్రజలు రెండు వేరువేరు అస్తిత్వాలు గల తెలుగువారు 1956 వరకూ ఉన్నారు అన్నది సత్యం. బ్రిటీషు సామ్రాజ్యవాదకోరలలో చిక్కి అవస్థలు పడి విముక్తమైన తెలుగువారు, భారతీయుడైన ముస్లిం రాజు పాలననుంచి, భారత యూనియన్‌లోకి సైనిక దండయాత్రద్వారా కలపబడిన స్వతంత్ర తెలుగువారు ఉన్నారు. ఈ రెండు రీతుల తెలుగువారు భిన్న పరిస్థితుల్లో జీవించిన వేరువేరు మనస్తత్వాలు, జీవన దృక్పథాలు కలిగి ఉన్నారన్నది గుర్తించడం అవసరం.

1948 సెప్టెంబర్ 17 వరకు స్వతంత్రదేశంగా ఉన్న నిజాం దేశంలో వరంగల్, మెదక్ అనే రెండు సుబాలుగా, తొమ్మిది జిల్లాలుగా తెలుగు ప్రాంతం ఉండేది. మిగిలిన రెండు సుబాలు మరాఠ్వాడా 5 జిల్లాలు, కర్నాటక సుబా 3 జిల్లాలు గల భూభాగం. హైదరాబాద్ రాజ్యం,  కృష్ణాగోదావరి నదుల మధ్య గల సంపద్వంత భూమి. అడవులు, ఆదివాసీ ఆవాసాలు, గ్రామాలు, నగరాలు గల ప్రాంతమది. బ్రిటీషు  సైన్య సహకార ఒప్పందంలో ఉండి, వారి కపట పాలనా ప్రభావం వల్ల, అసఫ్‌జాహీ రాజులు టిప్పుసుల్తాన్‌కు వ్యతిరేకంగా పనిచేశారు.

టిప్పును ఓడించిన బ్రిటీష్‌వారు, నైజాం రాజ్యంలోని కోస్తా ప్రాంతాన్ని, మదరాసుకు సమీపంలోని తెలుగు ప్రాంతాలను సైన్యసహకారం పేరిట కబళించివేశారు.వాటికే దత్త మండలాలని పేరు. ఇది చరిత్రలో ఒక పెద్దమలుపు. ఆనాడు నైజాం రాజు టిప్పుకు సహకరించి ఉంటే భారతదేశ చరిత్ర మరో తీరులో ఉండేది. ఈ సహకారం తరువాత నైజాంరాజ్యంలోకి ప్రత్యక్ష జోక్యం చేసుకోమని బ్రిటీష్‌వాళ్ళు చెప్పారు.కానీ క్రమ క్రమంగా ఈ రాజ్యాన్ని వారు ఎంతో దోచుకున్నారు. చెప్పుచేతల్లో ఉంచుకున్నారు. పాలనా బాధ్యత నిజాముకూ, అధికారాలు పరోక్షంగా బ్రిటీషువారు పొందారు. సాంకేతికంగా స్వతంత్రంగా ఉండికూడా బ్రిటీష్ అదుపాజ్ఞలలో ఉంది నైజాం దేశం. ఆచార్య సరోజినీరే గాని నిజాం 'బ్రిటీష్ సంబంధాలు' అన్న పుస్తకంలో ఈ విషయాలను సవివరంగా వివరించారు.

కోస్తా ప్రాంతంలోని, దత్తమండలాల్లోని తెలుగువారు బ్రిటీష్ పాలనలోకి వెళ్ళిపోయినారు. 1700 మధ్యనాటికి వారు ఉమ్మడి మదరాసు అని పిలవబడే బహుభాషా వ్యవహర్తల విశాల భూభాగంలో భాగమైనారు. ఉమ్మడి మదరాసు రాష్ట్రం నేటి ఒరిస్సాలోని గంజాం జిల్లానుంచి కన్యాకుమారి వరకున్న తూర్పు తీరమంతా విస్తరించి ఉంది. తమిళం, మళయాళం, తెలుగు, ఒరియా భాషా వ్యవహర్తలు గల ప్రాంతమది. బ్రిటీష్‌వారి సైనిక, కేంద్రీకృత, వనరుల దోపిడీకి అనుగుణమైన విశాల భూభాగమది. బ్రిటీష్‌వారి ప్రత్యక్ష పరిపాలనలో, వారి సామాజికార్థిక, విధానాలతో ఆ ప్రాంతం ప్రభావితమైంది. వలసవాదుల ఆధునికత, ఆంగ్లవిద్య, మిషనరీల విశేష కృషి, ఆ ప్రాంతాన్ని ఎంతో ప్రభావితం చేసినవి.

అన్నిటికంటే ముఖ్యంగా 1800 మధ్యనాటికే స్థానిక రెవెన్యూను పెంచే ఉద్దేశ్యంతో రైతువారీ పద్ధతిన రైతే భూమిశిస్తును మధ్యవర్తి లేకుండా ప్రభుత్వానికి చెల్లించే ఏర్పాటు చేశారు. (జమిందారులు ఎందరో ఉన్నప్పటికీ, బ్రిటీష్ వ్యతిరేక జమిందారులను తొలగించుకునేందుకు ఈ రైతువారీ పద్ధతి వారికి సహకరించింది.) కృష్ణా, గోదావరీ డెల్టాలలో వరద నివారణ, నీటిపారుదల పెంచే చర్యలను ఆనాటి బ్రిటీష్ ఆర్మీ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ పూర్తిచేశాడు. ఈ పరిణామాలు కృష్ణా, గోదావరీ మైదానంలో కొత్త భూసంబంధాలకు తెరలేపినవి దీంతో ఉత్పాదకత పెరిగింది. కొత్త ఆర్థిక రాజకీయశక్తులు ఉద్భవించినాయి. ఇది మదరాసు రాష్ట్రంలో జరిగిన ప్రధాన మార్పు.అక్కడ స్వంతరైతులు, జమీందారు, పరగణాదారులు, అగ్రహారాలు ఇట్లా శ్రేణిగతంగా భూసంబంధాలుండేవి.

ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. మదరాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతంలో అంతటా సౌభాగ్యం వెల్లివిరిసిందని చెప్పలేము. రైత్వారీ వ్యవస్థ వల్ల మెరుగుపడిన ప్రాంతంలో నూతన రాజకీయశక్తులు ముందుకొచ్చినవి. ఆ సామాజికార్థిక బృందాలు, ఇంగ్లీషు విద్య, ఇంగ్లీషు పాలనా, ఇంగ్లీషు వాణిజ్యతర్కాన్ని, వారి కపట రాజకీయాలను, వక్ర దృష్టినీ అందుకున్నారు. నీటిపారుదల మెరుగుపడిన కోస్తా ప్రాంతంలో నూతన ఆధిపత్యశక్తులు మెరుగుపడసాగినాయి. ఇది ఉమ్మడి మదరాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతంలోనే అంతర్గత ప్రాంతీయ అసమాన అభివృద్ధికి దారితీసింది. అటువంటి అసమానతను స్వతంత్ర్యానంతర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూడా తొలగించలేక పోయిందనేది సత్యం.

## 1.2 రెండు ప్రాంతాలు విభిన్నతలు :

తెలుగువారంతా ఒకటే అనే భావన 1900 కంటే ముందు లేదు. దాని వయసు 100 ఏళ్ళ కంటే ఎక్కువకాదు. 1700 మధ్యనాటికి తెలుగుభాష మాట్లాడే ప్రజలు పలు ప్రాంతాల్లో ఉండినారు. (ఈనాటికీ ఆంధ్రప్రదేశ్ సరిహద్దులకు అవతల దాదాపు 7 కోట్లమంది తెలుగు తల్లిభాషగా ఉన్నవారు ఉన్నారన్నది ఒక అంచనా. శ్రీ సా.వెం. రమేష్ తన పొరుగు తెలుగు పుస్తకంలో తెలుగులవిస్తృతి భాషా శాస్త్ర మానవశాస్త్ర దృక్పథంనించి వివరించారు.) పాలనా ప్రాంతము, భాషావ్యవహార ప్రాంతము వేరువేరుగా ఉండిన కాలమది. ప్రజలు ఒక పాలనారూపం కింద ఉండాలంటే ఒకటే భాష మాట్లాడాలనే వాదం ఆనాడులేదు. భాష ఆధారంగా ప్రాంత ప్రజలు కలిసి ఉండాలి అన్న వాదన మనదేశంలో 1900 మొదటి వరకు లేదు. ప్రజల జీవితాలలోకి రాజ్యపు ప్రమేయమూ తక్కువగా ఉన్న కాలమది. భారతీయులంతా ఒక్కటే అన్న జాతీయవాదం 1800 చివర మొలకెత్తింది. దాని తరువాతనే తెలుగు మాట్లాడే వారంతా ఒకటి అన్న వాదన 1900 తరువాత ముందుకొచ్చింది. తరువాత అనేక చారిత్రక పరిణామలు జరిగినాయి.

మదరాసు రాష్ట్రంలోని తెలుగువారు ఆంధ్రమహాసభ పేరిట 1912 నుంచి తమ భాషారాజకీయ వ్యక్తీకరణ వేదికను ఏర్పాటు చేసుకున్నారు. 1917 రష్యా విప్లవం తరువాత వారు కమ్యూనిస్టు భావాలవైపు కదిలారు. 1928లో జమీందారి వ్యతిరేకత లక్ష్యంగా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం స్థాపించడం జరిగింది. 1900 ఆరంభంనుంచి ఆంధ్రులు భారత జాతీయోద్యమంలో పాలుపంచుకోవడం మొదలుపెట్టారు. 'భాషాప్రాతిపదికన జాతినిర్మాణం' అన్న భావనను తరువాత ఆంధ్రులు

అందిపుచ్చుకున్నారు. వీరికి 'బెంగాలు జాతీయవాదం' స్ఫూర్తినిచ్చింది. విశాలాంధ్ర అన్న భావన కాంగ్రెస్‌వాదులు, కమ్యూనిస్టులూ అయిన ఆంధ్రులు సృష్టించారు, మద్దతు కూడగట్టారు.

భాషా పరంగా మనమంతా ఒక్కటి అన్న వాదనకు బ్రిటీష్ ఆంధ్ర ప్రాంతంలో ఏకాభిప్రాయం లేదు. మదరాసు రాష్ట్రంలోని దత్తమండలాలలోని (నేటి రాయలసీమ జిల్లాలు) వారు, కోస్తాంధ్ర (వాటిని ఉత్తర సర్కారులని పేరుండేది) వారితో కలసి ఉండబోమన్నారు. వారు రాయలసీమ మహాసభను స్థాపించుకున్నారు. 1937లో కోస్తాంధ్ర నాయకులూ రాయలసీమ నాయకులూ శ్రీబాగ్ ఒడంబడిక అనే పెద్దమనుషుల ఒప్పందం చేసుకున్నారు. మదరాసునుంచి 11 జిల్లాలు గల తెలుగు ప్రాంతం విడిపోయేందుకు ఐకమత్యంలో కృషిచేయాలన్నది ఆ ఒప్పందం ఉద్దేశ్యం. ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే రాయలసీమకు కృష్ణాజలాలు ఇవ్వడం, రాయలసీమ అభివృద్ధికి కృషిచేయడం ఇవన్నీ ఆ ఒప్పందంలో అంశాలు.

భారత దేశంలో ప్రత్యక్షంగా బ్రిటీష్ పాలనలో గల ప్రాంతం "ఆధునికమైందనీ", బ్రిటీష్ పాలనలో లేని ప్రాంతం "వెనుకబడిందని" అనే ఒక భావన 1940ల నాటికి బలంగా ఉండింది. నేటికీ ఉన్నది. ఈ ఆలోచన ప్రకారం బ్రిటీష్ పాలన పరాయి పాలన అయినా ప్రజలను "ఆధునికులుగా" మార్చడంలో ఎంతోకృషి చేసిందని, అందువల్ల ఆ మేరకు బ్రిటీషు పాలన మంచిదేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఒక రకంగా బ్రిటీషు వలస పాలన లేకుటే "మనం ఎదిగేవారిమి" కామేమోనన్న అనుమానమూ ఈ వాదనల సమర్ధకులు వ్యక్తం చేస్తుంటారు.

1948 నాటికి ఇటువంటి ఆలోచనలు గల భారత సైనిక, సివిలియన్ అధికారుల పాలనలోకి, వారికి ఎంతో అవసరమైన బ్రిటిషాంధ్ర (నేటి కోస్తాంధ్ర, రాయలసీమ) వారి నియంత్రణలోకి హైదరాబాద్ రాజ్యం అందులోగల తెలంగాణా ప్రాంతం వెళ్ళిపోయింది. అభివృద్ధి చెందాలంటే, వలస పాలన, ఇంగ్లీషు చదువు, ఇంగ్లీషు పాలనా రూపాలు తప్పనిసరి అన్న అభిప్రాయంగలవారి పాలనలోకి దురదృష్టవశాత్తు ఎటువంటి షరతులు లేకుండా నైజాం దేశం చేరిపోయింది. సమస్యంతా అక్కడే ఉన్నది.

ఈ దృక్పథం గలవారు తెలంగాణా ప్రాంతాన్ని తక్కువ నాగరికమైన ప్రాంతంగా భావించారు. వైవిధ్యాలను గుర్తించి గౌరవించవలసిన స్థానంలో, వైవిధ్యం తిరస్కారానికి గురైన స్థితి దేశీయ రాచరికాలు 1947లో బ్రిటీషిండియాలో చేరిన చాలా చోట్ల కనిపిస్తుంది. తమకంటే భిన్నమైన వారిని తక్కువ స్థాయివారని, సంస్కరింపదగిన

వారనీ, తెలివి తేటలు నేర్చుకోవలసిన వారినీ భావించే మనస్థితిని వలసవాద మనస్థితి అంటారు.

భారతదేశంలో స్థానిక రాచరికాల పాలనను, బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ పాలననూ (1857 వరకు) బ్రిటీష్ రాణీ పాలన (1858 నుండి 1948)ను పోల్చి చూసే అధ్యయనాలు జరగవలసి ఉన్నది. వలసపాలన లేకపోతే భారతదేశం చెడిపోయేది, అన్న భావన ఆమోదించదగింది కాదు. ఈ కోణం నుంచి రాచరికంలో ఉన్న నిజాం దేశం దాని, స్థల కాల సందర్భాలలో పరిశీలించవలసిన అవసరం ఉంది. “నిజాం పాలన దుర్భరమైంది, నిరంకుశమైంది.” అన్నమాటకు గల కాల, స్థల సరిహద్దులను గుర్తించాలి. అతి సామాన్యీకరణ (over generalistion) ఎవరు చేసినా అది సరికాదని గుర్తించాలి.

రైతాంగ పోరాటం, రజాకార్ల దుర్మార్గాలు జరిగిన కాలానికి అతీతంగా నైజాం దేశచరిత్ర ఉందని గుర్తెరగాలి. ఇలాకాకుండా ఒక వెనుకబడిన, భ్రష్ట ప్రాంతంగా ఉన్న ప్రాంతాన్ని రక్షించి, సంస్కరించాము అన్న ధోరణి చూపడం ఆధిపత్య ధోరణి. అది సరైన జాతినిర్మాణంవైపు అడుగు వేయనివ్వదు. భారతదేశ ప్రభుత్వంలో పటేల్ ఆయన అనుయాయులు భావించినట్టే, బ్రిటిషాంధ్రులు తెలంగాణావారి పట్ల ఇటువంటి చులకన అభిప్రాయాలు కలిగి ఉండినారనిపిస్తుంది. స్వతంత్ర భారతదేశంలోకి ( బ్రిటీష్‌పాలిత) దేశీయ రాజ్యాల విలీనాన్ని కొత్తకోణం నుంచి, అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ గురించి, అటువంటి ప్రాంతాల సమకాలిక స్థితిని అర్థం చేసుకోవడానికి అది అవసరం.

హైదరాబాద్ దేశం ప్రత్యక్ష బ్రిటీషు పాలనలో లేదు. అది స్వతంత్ర విధేయ మిత్రదేశం (Faithfully ally). ఇక్కడి పాలనా రూపం బ్రిటీషు పాలనారూపం కంటే భిన్నమైనది. ఇది రాచరికపు పాలన. జమీందారులు, కౌలుదారులు, శ్రామికులు, వివిధ వృత్తుల వారుండే సామాజికార్థిక సంబంధాలు ఇక్కడ ఉండేవి. బ్రిటీషు రెసిడెంట్ ఉండేవాడు. రోజువారీ వ్యవహారాల్లో అతని జోక్యం ఉండేదికాదు. నిజాం దేశానికి కరెన్సీ, సైన్యం పోలీసు, రైల్వే, పోస్టల్, న్యాయవ్యవస్థలుండేవి. సాలార్జంగ్ సంస్కరణలు అనే పేరిట రెవెన్యూ నిర్వహణలో అనేక మార్పులు జరిగాయి. ఇక్కడ నిజాం రాజ్యంలో జమీందారి భూసంబంధాలు బలంగా ఉండినవి. ఆచార్య భానుమతీరంగారావు నిజాం రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థపై రాసిన గ్రంథం Land Revenue administration in Nizams dominians 1853-1948లో ఈ అంశాలపై సవివర సమాచారం ఉంది. ఈ దేశంలో 6వ నిజాం అయిన మీర్ మహబూబ్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1791**

* * *